పొంచి ఉన్న ప్రమాదం

విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న కేబుల్ వైర్లు

- తొలగించాలని కోర్టు ఆదేశించినా స్పందన కరువు
- స్తంభాలను ఎక్కాలంటే జంకుతున్న సిబ్బంది

మెదక్‌జోన్: విద్యుత్ స్తంభాలకు ప్రైవేట్ వ్యాపారులు విచ్చలవిడిగా కేబుళ్లను చుట్టుతూ వారి పనులు చేసుకుంటున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో జరిగిన ఘటనతో రాష్ట్రంలో కరెంట్ స్తంభాలకు చుట్టిన కేబుళ్లను తొగించాలని హైకోర్టు ఆదేశించిన విషయం విదితమే. దానిపై స్పందించిన ఉపముఖ్యమంత్రి సైతం వెంటనే కేబుళ్లను తొలగించాలని ఆ శాఖకు ఆదేశించారు. అయినా అధికారులు వాటిని పూర్తి స్థాయిలో తొలగించటంతో మీనామేషాలు లెక్కిస్తున్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా జిల్లాకేంద్రంతో పాటు మున్సిపాలిటీలు, మండల కేంద్రాలు, గ్రామాలలో సైతం ఇంటర్‌నెట్, టెలివిజన్ కేబుళ్లను ప్రైవేట్ వ్యాపారులు ఇష్టానుసారంగా విద్యుత్ స్తంభాలకు చుట్టి వ్యాపారం కొనసాగిస్తున్నారు. కాగా విద్యుత్ స్తంభాలకు గల కేబుళ్లను తొలగించాలంటూ కోర్టు ఆదేశాలు రావటంతో జిల్లాలో 410 లొకేషన్లలో స్తంభాలకు కేబుళ్లు అత్యధికంగా ఉన్నట్లు గురించిన అధికారులు.. వాటిలో 220 లొకేషన్లలో స్తంభాల నుంచి వైర్లను తొలగించినట్లు ఆశాఖ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఇంకా 190 లొకేషన్లలో తొలగించాల్సి ఉంది. జిల్లా కేంద్రంలో ఈ తీగలు ఎక్కడ చూసినా స్తంభాలకు ప్రమాదకంగా ఉన్నాయి. విద్యుత్ సమస్య ఏర్పడినప్పుడు సిబ్బంది స్తంభాలపైకి ఎక్కాలంటే కేబుళ్లతో ఇబ్బందులు పడుతునట్లు తెలిసింది. కేబుల్ తేలి విద్యుత్ వైర్‌కు తగిలిందంటే ఆ ప్రమాదం ఎంతటి ఘోరంగా ఉంటుందనేది ఊహకందనిది. స్తంభాలకు కేబుళ్లను చుట్టడంతో ఎత్తయిన వాహనాలు విద్యుత్ వైర్ల కింద నుంచి వెళ్లాలంటే ఆ వాహనాలకు కేబుళ్లు తగిలి విద్యుత్ అంతారాయం ఏర్పడే అవకాశం లేకపోలేదు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదం జరుగక ముందే కేబుళ్లను తొలగించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.


మెదక్‌లో ఓ విద్యుత్ స్తంభానికి చుట్టిన కేబుళ్లు

త్వరలో తొలగిస్తాం

విద్యుత్ స్తంభాలకు చుట్టిన కేబుళ్లను తొలగించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయి. ఇప్పటి వరకు 60 శాతం కేబుళ్లు తొలగించాం. ఇంకా 40 శాతం కేబుళ్లు ఉన్నాయి వాటిని సైతం త్వరలో తొలగిస్తాం.



– నారాయన్ నాయక్ ఎస్ఈ

పండగపూట పస్తులు తప్పదా?

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆసిఫ్


ఎంపీడీఓకు వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్మికులు

మనోహరాబాద్(తూప్రాన్): గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కార్మికులకు ఇప్పటికే మూడు నెలల వేతనాలు రాలేదని, దీంతో వచ్చే దసరాకు పస్తులుండాలా అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆసిఫ్ అధికారులను ప్రశ్నించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సీఐటీయూ, పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం ఎంపీడీఓ రవీందర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందన్నారు. వారికి నెల నెలా వేతనాలు చెల్లిస్తే వారికి సమస్యలు లేకుండా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ప్రతి నెల సబ్బులు, నూనెలు ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల డ్రెస్సులు, పనిముట్లు సైతం అందివ్వాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు పోస్టల్ ఆధ్వర్యంలో అధికారులే బీమా చేయించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్, అర్జున్, సురేష్, హసన్, శోభ, నవనీత, సునీత, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న పోలీసులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంటలో బుధవారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్ఐ బిక్యానాయక్ మాట్లాడుతూ ఫోన్ లలో లాటరీ వచ్చిందని మోసం చేసి బ్యాంకు ఖాతాల్లో డబ్బులను కాజేసే ఘటనల గురించి వివరించారు. గ్రామాల్లో జరిగే దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లను గురించి తెలియజేశారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడంతో కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సత్తయ్య, రాములు, వెంకటేశం, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే రోహిత్‌రావు

పాపన్నపేట(మెదక్): పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. బుధవారం పాపన్నపేటలో 66 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారఖ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడుపాయలకు ,రూ.50 కోట్ల రోడ్డు మంజూరు చేయించానన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీఓ విష్ణువర్ధన్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు గోవింద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట మండలంలో 33 కళ్యాణలక్ష్మి, ఆరు షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాలతి, ఎంపీడీఓ దామోదర్, కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, జనార్ధన్, మనోజ్, గోవర్ధన్, రమేష్‌గౌడ్ ఉన్నారు.


పాపన్నపేటలో కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రోహిత్

ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారీ చిట్యాల ఐలమ్మ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలో పలుచోట్ల ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు కొనియాడారు.


నర్సాపూర్‌లో ఐలమ్మకు నివాళులు అర్పిస్తున్న రజక సంఘం, బీజేపీ నాయకులు


తూప్రాన్‌లో ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు


మాసాయిపేటలో ...


పెద్దశంకరంపేటలో చాకలి ఐలమ్మ వర్ధంతి


రేగోడ్: ఐలమ్మ వర్ధంతి నిర్వహిస్తున్న దృశ్యం


కౌడిపల్లి: వెల్మకన్నలో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న గ్రామస్తులు


నిజాంపేటలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు


శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్లలో ఐలమ్మకు నివాళులు అర్పిస్తున్న రజక సంఘం నేతలు

స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలి

ఎస్ఐ నర్సింహులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): విద్యార్థులు స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉంటూ, చదువుపై దృష్టి పెట్టాలని ఎస్ఐ నర్సింహులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిట్కుల్ పాఠశాల విద్యార్థులకు షీటీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు, మహిళలకు షీటీం అండగా ఉంటుందన్నారు. విద్యార్థులు మొబైల్స్ వాడుతూ అనవసరమైన యాప్స్ వినియోగిస్తూ, మోసాలకు గురవుతున్నారన్నారు. మొబైల్స్‌లో అనవసర లింక్‌లపై క్లిక్ చేస్తూ సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకోవన్నారు. అనంతరం వారు పాఠశాల షీటీంను ఏర్పాటు చేసి, విద్యార్థులపై ఏవైనా దాడులు, అఘాయిత్యాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నర్సింహులు

సమగ్ర సస్యరక్షణపై అవగాహన


లింగాకర్షక బుట్టల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

చిన్నశంకరంపేట(మెదక్): పంటలు సాగు చేసే ప్రతి రైతుకు సమగ్ర సస్యరక్షణపై అవగాహన అవసరమని కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదారాబాద్ హెచ్ఆర్‌డీ ఇన్‌చార్జి సునీత అన్నారు. బుధవారం చిన్నశంకరంపేట రైతు వేదికలో రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే రసాయనాలు పిచికారీ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం రుద్రారం శివారులో ఓ రైతు పొలాన్ని సందర్శించి లింగాకర్షక బుట్టల వినియోగం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్, కేంద్రీయ సమగ్ర సస్య రక్షణ కేంద్రం అధికారులు వెంకట్‌రెడ్డి, ఉదయ్‌శంకర్, బసవప్ప, ఏఓ ప్రవీణ్‌కుమార్, ఏఈఓ మధులిక పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి అనర్థం

మున్సిపల్ కమిషనర్ శ్రీరాంచరణ్‌రెడ్డి

నర్సాపూర్: ప్లాస్టిక్‌తో పర్యావరణానికి అనర్థం జరుగుతోందని మున్సిపల్ కమిషనర్ శ్రీరాంచరణ్‌రెడ్డి చెప్పారు. బుధవారం పట్టణంలోని గీత విద్యాల యం విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలు, వాటి నివారణ మార్గాలు, ప్లాస్టిక్ వినియోగంతో సంభవించే అనర్థాలను నాటకాలు, ప్ల కార్డుల రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌తో అనర్థాలను వివరించి దాని వాడకాన్ని అందరు మాను కోవాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేనేజర్ మధుసూదన్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ మహేష్, ఇతర సిబ్బంది శ్రీకాంత్, ఉదయ్‌కుమార్ పాఠశాల ప్రిన్సిపాల్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కమిషనర్ రాంచరణ్‌రెడ్డి

వ్యక్తి అదృశ్యం


విజయ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన విజయ్ ఐదు నెలల క్రితం జీవనోపాధి కోసం తెల్లాపూర్‌కు వలస వచ్చాడు. తెల్లాపూర్ పరిధిలోని అపర్ణ లేబర్ క్యాంపులో నివాసం ఉంటూ ప్లంబర్‌గా పని చేస్తున్నాడు. కాగా ఈనెల 7వ తేదీ ఉదయం 8 గంటల సమయంలో సామగ్రి తీసుకొని వస్తానంటూ తోటి స్నేహితులకు చెప్పి తన గదిలో నుంచి బయటికి వెళ్లాడు. తిరిగి గదికి రాకపోవడంతో అతని మిత్రులు, బంధువుల వద్ద ఆరా తీసిన ఆచూకి లభించలేదు. దాంతో తోటి స్నేహితులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. మండలంలోని గూడూర్, తాళ్లపల్లితండా, పోతులబోగూడ గ్రామాల్లో అనారోగ్యం, వివిధ కారణాలతో మృతిచెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే బుధవారం పరామర్శి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, నాయకులు కల్లూరి హరికృష్ణ, మన్సూర్, యాదగౌడ్ తదితరులు ఉన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జూనియర్ సివిల్ జడ్జి హేమలత

నర్సాపూర్: ఈనెల 13న స్థానిక కోర్టులో చేపట్టే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ హేమలత సూచించారు. ఆమె బుధవారం కోర్టు హాలులో పోలీసు అధికారులు, న్యాయవాదులతో లోక్ అదాలత్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కక్షిదారులు రాజీ కుదుర్చుకునేందుకు పోలీసు అధికారులు న్యాయవాదులు సహకరించాలని చెప్పారు. సమావేశంలో ఎస్ఐలు లింగం, మధుకర్‌రెడ్డి, నర్సింలు, న్యాయవాదులు స్వరూపరాణి, సత్యనారాయణ, సాయిరాం పాల్గొన్నారు.

పదోన్నతి ఉపాధ్యాయులకు సన్మానం

మెదక్ కలెక్టరేట్: జిల్లాలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను బుధవారం జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన భౌతిక రసాయన శాస్త్ర కాంప్లెక్ సమావేశంలో భాగంగా గెజిటెడ్ హెచ్‌ఎంలను సన్మానించారు. ఇటీవలే ఫిజికల్ సైన్స్ విభాగం నుంచి ఎల్ల సుకన్య గెజిటెడ్ హెచ్‌ఎంగా మాచవరం పాఠశాలకు పదోన్నతిపై వచ్చారు. అలాగే కొల్చారానికి గెజిటెడ్ హెచ్‌ఎంగా బి.రేవతి పదోన్నతిపై వచ్చారు. వీరిని ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం బాధ్యులు మల్లారెడ్డి, పొద్దార్ మధుకర్ రావు, కామాటి పండరి, సంతోష్ కుమార్, దుర్గా ప్రసాద్, సరిత, ఇందిరా, శైలజ, రజిని, భాను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


గెజిటెడ్ హెచ్‌ఎంలను సన్మానిస్తున్న దృశ్యం

సాగులో సాంకేతికతను ఉపయోగించుకోవాలి

మండల వ్యవసాయ అధికారి బాల్‌రెడ్డి

హవేళిఘణాపూర్(మెదక్): రైతులు పంటల సాగులో సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా సులభతరంగా వ్యవసాయం చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి బాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన హవేళిఘణాపూర్‌లో రైతులు డ్రోన్ సాయంతో మందు పిచికారీని చేసే పద్ధతిని ఆయన పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. సాంకేతికతను ఉపయోగించుకొని సాగులో మెలకువలు పాటించాలని ఆయన సూచించారు.


డ్రోన్ పనితీరును గురించి వివరిస్తున్న బాల్‌రెడ్డి

కుంగిన కల్వర్టుకు మరమ్మతులు


కల్వర్టుకు మరమ్మతులు చేయిస్తున్న స్వామిరాజ్

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చందంపేట-రుద్రారం గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు భారీ వర్షంతో కుంగిపోగా తాజామాజీ సర్పంచ్ స్వామిరాజ్ ముందుకు వచ్చి కల్వర్టు మరమ్మతులు చేపట్టారు. కల్వర్టు కుంగిన చోట జేసీబీతో బండరాళ్లను సరిచేసి మట్టిని నింపారు. తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో వాహనాల రాకపోకలకు ఆటంకం తొలగింది. నెల రోజులుగా గ్రామానికి బస్ సౌకర్యం నిలిచిపోగా మరమ్మతులు చేపట్టడంతో బుధవారం బస్సు ప్రారంభమైందని గ్రామస్తులు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

◆ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నర్సాపూర్: సీఎం రిలీఫ్ ఫండ్ పథకంతో పేదలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి చెప్పారు. బుధవారం మెదక్, నర్సాపూర్ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. పథకం కింద ప్రభుత్వం నుంచి పేదలకు ఆర్థిక సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

◆ టేక్మాల్(మెదక్): మండలంలోని పలువురు లబ్ధిదారులకు రూ.13.47లక్షల విలువైన చెక్కులను బుధవారం కాంగ్రెస్ నాయకులు అందించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్, జోగిపేట మార్కెట్ కమిగా వైస్ చైర్మన్ సత్యనారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్లు సత్యం, పాపయ్య, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, సంగమేశ్వర్‌గౌడ్, శ్రీధరచారి, కిషోర్, సాగర్, మజహర్, మాణెయ్య, మహేష్‌రెడ్డి, రాజుగౌడ్, పెంటయ్య, సంగమేశ్వర్, భూంరెడ్డి, రాంచందర్, సాయిబాబ తదితరులు ఉన్నారు.

◆ నేటి ధర్నాను విజయవంతం చేయండి

కౌడిపల్లి(నర్సాపూర్): ఈనెల 11న ఉదయం 10గంటలకు కౌడిపల్లిలో విద్యుత్, యూరియా సమస్యలపై నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామాగౌడ్ తెలిపారు. ప్రభుత్వ నిర్లక్షానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రైతులకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని, ఈ ధర్నాలో ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్గొంటారని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

◆ ఫైనల్ ఓటరు లిస్టు విడుదల

మనోహరాబాద్(తూప్రాన్): మండల పరిషత్, జిల్లా పరిషత్‌కు సంబంధించిన ఫైనల్ ఓటర్ లిస్టును మనోహరాబాద్ ఎంపీడీఓ రవీందర్ విడుదల చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఫైనల్ లిస్టును ఏర్పాటు చేశారు. మండలంలో 7 ఎంపీటీసీ స్థానాలు, ఒక జడ్పీటీసీ 37 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. 10,307 మంది పురుషులు, 10709 మంది మహిళా ఓటర్లు కలిపి 21,016 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

◆ హవేళిఘణాపూర్(మెదక్): మెదక్ మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన జెడ్పీటీసీ ఎంపీటీసీ ఫైనల్ ఓటరు లిస్టును గ్రామ పంచాయతీల్లో బుధవారం విడుదల చేసినట్లు ఎంపీడీఓ ప్రవీణ్ తెలిపారు. గత 6వ తేదీన ఓటరు లిస్టులు అభ్యంతరాల కోసం అందుబాటులో ఉంచి 10న చివరిగా ఓటరు లిస్టు ఫైనల్ చేసి విడుదల చేసినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు నగేశ్, అశోక్, నవనీత తదితరులు ఉన్నారు.

◆ శివ్వంపేట(నర్సాపూర్): ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఓటరు తుది జాబితాను బుధవారం ఎంపీడీఓ వెంకట లక్ష్మయ్య విడుదల చేశారు. 12 ఎంపీటీసీ, జెడ్పీటీసీకి సంబంధించి మండల వ్యాప్తంగా 34,197 మంది ఓటర్లు ఉండగా.. 65 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

◆ పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేటకు చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ అశోక్ పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం దుప్పట్లను పంపిణీ చేశారు. చలికాలం వస్తుండటంతో ఉదయం పూట పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు ఉపయోగకరంగా ఉండేందుకు దుప్పట్లను పంపిణీ చేసినట్లు అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్మీ జవాన్‌ను పలువురు అభినందించారు.

క్లుప్తంగా

పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిగా నర్సింహారెడ్డి


నియామక పత్రాన్ని అందిస్తున్న డీసీఓ కరుణాకర్

టేక్మాల్(మెదక్): టేక్మాల్ ప్రాథమిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జిగా బి.నర్సింహారెడ్డికి బుధవారం డీసీఓ కరుణాకర్ నియామక పత్రాన్ని అందించారు. ఇదివరకు పీఏసీఎస్ చైర్మన్‌పై అవినీతి ఆరోపణలు ఉన్నందున నర్సింహారెడ్డిని నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు పాపయ్య, సత్యనారాయణ, లక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'తో ఇసుక మేటల తొలగింపు

ఎంపీడీఓ షాకీర్‌అలీ

పెద్దశంకరంపేట(మెదక్): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ఆయా గ్రామాలలో పంటలు దెబ్బతిన్నాయని ఎంపీడీఓ షాకీర్‌అలీ అన్నారు. బుధవారం ఆయా గ్రామాలలో వ్యవసాయ అధికారి కృష్ణతో కలిసి వివరాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పంటలలో ఇసుక మేటలను తొలగించుకునేందుకు ఉపాధిహామీ ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిదని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ విషయమై ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఏఈఓలు, అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ సంతోష్ కుమార్, ఏఈఓలు అఖిల్, వినీత్, ఈసి. నవాజుద్దీన్; టీఏ మోహన్ తదితరులు ఉన్నారు.

మహిళ ఓటర్లే ఎక్కువ

ఎంపీడీఓ మధులత


తుది ఓటరు జాబితాను చూపుతున్న ఎంపీడీఓ తదితరులు

నర్సాపూర్: మండలానికి సంబంధించిన తుది ఓటరు జాబితాను బుధవారం ఎంపీడీఓ మధులత నోటీసు బోర్డుపై ప్రదర్శనకు ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో మహిళ ఓటర్లు ఎక్కువగా ఉన్నారన్నారు. మండలంలోని 35 గ్రామ పంచాయితీలలో 27,758 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 13,541 మంది పురుషులు, 14,215 మంది మహిళా ఓటర్లతో పాటు ఇద్దరు ఇతరులు ఉన్నారని ఆమె వివరించారు. 35 గ్రామ పంచాయతీలకుగాను 58 పోలింగ్ స్టేషన్‌లను ఎంపిక చేసినట్లు మధులత వివరించారు. మండలంలో పది ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని చెప్పారు. ఆమె వెంట ఎంపీఓ శ్రీనివాస్, ఆఫీసు సూపరింటెండెంట్ మనోహర్ తదితరులు ఉన్నారు.

బెల్ట్ టైలు, గుర్తింపు కార్డుల పంపిణీ


టైలు, గుర్తింపు కార్డులు, బెల్ట్‌లు పొందిన విద్యార్థులు

రామాయంపేట(మెదక్): మండల ప్రజాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక బుధవారం విద్యార్థులకు టైలు, బెల్ట్‌లు, గుర్తింపు కార్డులు అందజేశారు. మండల విద్యాధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, సురేశ్, ఎమ్మార్సీ స్టాఫ్ సంతోష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డిజిటల్ తరగతులు ప్రారంభం


జీడిపల్లి పాఠశాలలో డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

మనోహరాబాద్(తూప్రాన్): ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం ఏఐ విద్యలో భాగంగా డిజిటల్ తరగతులను మండలంలోని పలు పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని జీడిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ తరగతులు నిర్వహించి విద్యార్థులకు అర్థమయ్యేలా చిత్రాలను చూపించి, వాటి గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిగా నర్సింహారెడ్డి



నియామక పత్రాన్ని అందిస్తున్న డీసీఓ కరుణాకర్

టేక్మాల్(మెదక్): టేక్మాల్ ప్రాథమిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జిగా బి.నర్సింహారెడ్డికి బుధవారం డీసీఓ కరుణాకర్ నియామక పత్రాన్ని అందించారు. ఇదివరకు పీఏసీఎస్ చైర్మన్‌పై అవినీతి ఆరోపణలు ఉన్నందున నర్సింహారెడ్డిని నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు పాపయ్య, సత్యనారాయణ, లక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'తో ఇసుక మేటల తొలగింపు

ఎంపీడీఓ షాకీర్‌అలీ

పెద్దశంకరంపేట(మెదక్): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ఆయా గ్రామాలలో పంటలు దెబ్బతిన్నాయని ఎంపీడీఓ షాకీర్‌అలీ అన్నారు. బుధవారం ఆయా గ్రామాలలో వ్యవసాయ అధికారి కృష్ణతో కలిసి వివరాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పంటలలో ఇసుక మేటలను తొలగించుకునేందుకు ఉపాధిహామీ ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిదని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ విషయమై ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఏఈఓలు, అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ సంతోష్ కుమార్, ఏఈఓలు అఖిల్, వినీత్, ఈసి. నవాజుద్దీన్; టీఏ మోహన్ తదితరులు ఉన్నారు.

మహిళ ఓటర్లే ఎక్కువ

ఎంపీడీఓ మధులత



తుది ఓటరు జాబితాను చూపుతున్న ఎంపీడీఓ తదితరులు

నర్సాపూర్: మండలానికి సంబంధించిన తుది ఓటరు జాబితాను బుధవారం ఎంపీడీఓ మధులత నోటీసు బోర్డుపై ప్రదర్శనకు ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో మహిళ ఓటర్లు ఎక్కువగా ఉన్నారన్నారు. మండలంలోని 35 గ్రామ పంచాయితీలలో 27,758 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 13,541 మంది పురుషులు, 14,215 మంది మహిళా ఓటర్లతో పాటు ఇద్దరు ఇతరులు ఉన్నారని ఆమె వివరించారు. 35 గ్రామ పంచాయితీలకుగాను 58 పోలింగ్ స్టేషన్‌లను ఎంపిక చేసినట్లు మధులత వివరించారు. మండలంలో పది ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని చెప్పారు. ఆమె వెంట ఎంపీఓ శ్రీనివాస్, ఆఫీసు సూపరింటెండెంట్ మనోహర్ తదితరులు ఉన్నారు.

బెల్ట్ టైలు, గుర్తింపు కార్డుల పంపిణీ



టైలు, గుర్తింపు కార్డులు, బెల్ట్‌లు పొందిన విద్యార్థులు

రామాయంపేట(మెదక్): మండల ప్రజాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక బుధవారం విద్యార్థులకు టైలు, బెల్ట్‌లు, గుర్తింపు కార్డులు అందజేశారు. మండల విద్యాధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, సురేశ్, ఎమ్మార్సీ స్టాఫ్ సంతోష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డిజిటల్ తరగతులు ప్రారంభం



జీడిపల్లి పాఠశాలలో డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

మనోహరాబాద్(తూప్రాన్): ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం ఏఐ విద్యలో భాగంగా డిజిటల్ తరగతులను మండలంలోని పలు పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని జీడిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ తరగతులు నిర్వహించి విద్యార్థులకు అర్థమయ్యేలా చిత్రాలను చూపించి, వాటి గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న కేబుల్ వైర్లు

- తొలగించాలని కోర్టు ఆదేశించినా స్పందన కరువు
- స్తంభాలను ఎక్కాలంటే జంకుతున్న సిబ్బంది

మెదక్‌జోన్: విద్యుత్ స్తంభాలకు ప్రైవేట్ వ్యాపారులు విచ్చలవిడిగా కేబుళ్లను చుట్టుతూ వారి పనులు చేసుకుంటున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో జరిగిన ఘటనతో రాష్ట్రంలో కరెంట్ స్తంభాలకు చుట్టిన కేబుళ్లను తొగించాలని హైకోర్టు ఆదేశించిన విషయం విదితమే. దానిపై స్పందించిన ఉపముఖ్యమంత్రి సైతం వెంటనే కేబుళ్లను తొలగించాలని ఆ శాఖకు ఆదేశించారు. అయినా అధికారులు వాటిని పూర్తి స్థాయిలో తొలగించటంతో మీనామేషాలు లెక్కిస్తున్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా జిల్లాకేంద్రంతో పాటు మున్సిపాలిటీలు, మండల కేంద్రాలు, గ్రామాలలో సైతం ఇంటర్‌నెట్, టెలివిజన్ కేబుళ్లను ప్రైవేట్ వ్యాపారులు ఇష్టానుసారంగా విద్యుత్ స్తంభాలకు చుట్టి వ్యాపారం కొనసాగిస్తున్నారు. కాగా విద్యుత్ స్తంభాలకు గల కేబుళ్లను తొలగించాలంటూ కోర్టు ఆదేశాలు రావటంతో జిల్లాలో 410 లొకేషన్లలో స్తంభాలకు కేబుళ్లు అత్యధికంగా ఉన్నట్లు గురించిన అధికారులు.. వాటిలో 220 లొకేషన్లలో స్తంభాల నుంచి వైర్లను తొలగించినట్లు ఆశాఖ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఇంకా 190 లొకేషన్లలో తొలగించాల్సి ఉంది. జిల్లా కేంద్రంలో ఈ తీగలు ఎక్కడ చూసినా స్తంభాలకు ప్రమాదకరంగా ఉన్నాయి. విద్యుత్ సమస్య ఏర్పడినప్పుడు సిబ్బంది స్తంభాలపైకి ఎక్కాలంటే కేబుళ్లతో ఇబ్బందులు పడుతునట్లు తెలిసింది. కేబుల్ తేలి విద్యుత్ వైర్‌కు తగిలిందంటే ఆ ప్రమాదం ఎంతటి ఘోరంగా ఉంటుందనేది ఊహకందనిది. స్తంభాలకు కేబుళ్లను చుట్టడంతో ఎత్తయిన వాహనాలు విద్యుత్ వైర్ల కింద నుంచి వెళ్లాలంటే ఆ వాహనాలకు కేబుళ్లు తగిలి విద్యుత్ అంతారాయం ఏర్పడే అవకాశం లేక పోలేదు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదం జరుగక ముందే కేబుళ్లను తొలగించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.



మెదక్‌లో ఓ విద్యుత్ స్తంభానికి చుట్టిన కేబుళ్లు

త్వరలో తొలగిస్తాం

విద్యుత్ స్తంభాలకు చుట్టిన కేబుళ్లను తొలగించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయి. ఇప్పటి వరకు 60 శాతం కేబుళ్లు తొలగించాం. ఇంకా 40 శాతం కేబుళ్లు ఉన్నాయి వాటిని సైతం త్వరలో తొలగిస్తాం.



\- నారాయన్ నాయక్ ఎస్ఈఈ

పండగపూట పస్తులు తప్పదా?

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆసిఫ్



ఎంపీడీఓకు వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్మికులు

మనోహరాబాద్(తూప్రాన్): గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కార్మికులకు ఇప్పటికే మూడు నెలల వేతనాలు రాలేదని, దీంతో వచ్చే దసరాకు పస్తులుండాలా అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆసిఫ్ అధికారులను ప్రశ్నించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సీఐటీయూ, పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం ఎంపీడీఓ రవీందర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందన్నారు. వారికి నెల నెలా వేతనాలు చెల్లిస్తే వారికి సమస్యలు లేకుండా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ప్రతి నెల సబ్బులు, నూనెలు ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల డ్రెస్సులు, పనిముట్లు సైతం అందివ్వాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు పోస్టల్ ఆధ్వర్యంలో అధికారులే బీమా చేయించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్, అర్జున్, సురేష్, హసన్, శోభ, నవనీత, సునీత, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంటలో బుధవారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్ఐ బిక్యానాయక్ మాట్లాడుతూ ఫోన్‌లలో లాటరీ వచ్చిందని మోసం చేసి బ్యాంకు ఖాతాల్లో డబ్బులను కాజేసే ఘటనల గురించి వివరించారు. గ్రామాల్లో జరిగే దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లను గురించి తెలియజేశారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడంతో కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సత్తయ్య, రాములు, వెంకటేశం, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే రోహిత్‌రావు

పాపన్నపేట(మెదక్): పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. బుధవారం పాపన్నపేటలో 66 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారఖ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడుపాయలకు ,రూ.50 కోట్ల రోడ్డు మంజూరు చేయించానన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీఓ విష్ణువర్ధన్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు గోవింద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట మండలంలో 33 కల్యాణలక్ష్మి, ఆరు షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాలతి, ఎంపీడీఓ దామోదర్, కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, జనార్దన్, మనోజ్, గోవర్దన్, రమేష్‌గౌడ్ ఉన్నారు.



పాపన్నపేటలో కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రోహిత్

ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారీ చిట్యాల ఐలమ్మ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలో పలుచోట్ల ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు కొనియాడారు.



నర్సాపూర్‌లో ఐలమ్మకు నివాళులు అర్పిస్తున్న రజక సంఘం, బీజేపీ నాయకులు



తూప్రాన్‌లో ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



మాసాయిపేటలో ...



పెద్దశంకరంపేటలో చాకలి ఐలమ్మ వర్ధంతి



రేగోడ్: ఐలమ్మ వర్ధంతి నిర్వహిస్తున్న దృశ్యం



కౌడిపల్లి: వెల్మకన్నలో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న గ్రామస్తులు



నిజాంపేటలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు



శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్లలో ఐలమ్మకు నివాళులు అర్పిస్తున్న రజక సంఘం నేతలు

స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలి

ఎస్ఐ నర్సింహులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): విద్యార్థులు స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉంటూ, చదువుపై దృష్టి పెట్టాలని ఎస్ఐ నర్సింహులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిట్కుల్ పాఠశాల విద్యార్థులకు షీటీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు, మహిళలకు షీటీం అండగా ఉంటుందన్నారు. విద్యార్థులు మొబైల్స్ వాడుతూ అనవసరమైన యాప్స్ వినియోగిస్తూ, మోసాలకు గురవుతున్నారన్నారు. మొబైల్స్‌లో అనవసర లింక్‌లపై క్లిక్ చేస్తూ సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకోవన్నారు. అనంతరం వారు పాఠశాల షీటీంను ఏర్పాటు చేసి, విద్యార్థులపై ఏవైనా దాడులు, అఘాయిత్యాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నర్సింహులు

సమగ్ర సస్యరక్షణపై అవగాహన



లింగాకర్షక బుట్టల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

చిన్నశంకరంపేట(మెదక్): పంటలు సాగు చేసే ప్రతి రైతుకు సమగ్ర సస్యరక్షణపై అవగాహన అవసరమని కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదారాబాద్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌చార్జి సునీత అన్నారు. బుధవారం చిన్నశంకరంపేట రైతు వేదికలో రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే రసాయనాలు పిచికారీ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం రుద్రారం శివారులో ఓ రైతు పొలాన్ని సందర్శించి లింగాకర్షక బుట్టల వినియోగం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్, కేంద్రీయ సమగ్ర సస్య రక్షణ కేంద్రం అధికారులు వెంకట్‌రెడ్డి, ఉదయ్‌శంకర్, బసవప్ప, ఏఓ ప్రవీణ్‌కుమార్, ఏఈఓ మధులిక పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



విజయ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన విజయ్ ఐదు నెలల క్రితం జీవనోపాధి కోసం తెల్లాపూర్‌కు వలస వచ్చాడు. తెల్లాపూర్ పరిధిలోని అపర్ణ లేబర్ క్యాంపులో నివాసం ఉంటూ ప్లంబర్‌గా పని చేస్తున్నాడు. కాగా ఈనెల 7వ తేదీ ఉదయం 8 గంటల సమయంలో సామగ్రి తీసుకొని వస్తానంటూ తోటి స్నేహితులకు చెప్పి తన గదిలో నుంచి బయటికి వెళ్లాడు. తిరిగి గదికి రాకపోవడంతో అతని మిత్రులు, బంధువుల వద్ద ఆరా తీసిన ఆచూకి లభించలేదు. దాంతో తోటి స్నేహితులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. మండలంలోని గూడూర్, తాళ్లపల్లితండా, పోతులబోగూడ గ్రామాల్లో అనారోగ్యం, వివిధ కారణాలతో మృతిచెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే బుధవారం పరామర్శి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, నాయకులు కల్లూరి హరికృష్ణ, మన్సూర్, యాదగౌడ్ తదితరులు ఉన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జూనియర్ సివిల్ జడ్జి హేమలత

నర్సాపూర్: ఈనెల 13న స్థానిక కోర్టులో చేపట్టే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ హేమలత సూచించారు. ఆమె బుధవారం కోర్టు హాలులో పోలీసు అధికారులు, న్యాయవాదులతో లోక్ అదాలత్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కక్షిదారులు రాజీ కుదుర్చుకునేందుకు పోలీసు అధికారులు న్యాయవాదులు సహకరించాలని చెప్పారు. సమావేశంలో ఎస్ఐలు లింగం, మధుకర్‌రెడ్డి, నర్సింలు, న్యాయవాదులు స్వరూపరాణి, సత్యనారాయణ, సాయిరాం పాల్గొన్నారు.

పదోన్నతి ఉపాధ్యాయులకు సన్మానం

మెదక్ కలెక్టరేట్: జిల్లాలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను బుధవారం జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన భౌతిక రసాయన శాస్త్ర కాంప్లెక్ సమావేశంలో భాగంగా గెజిటెడ్ హెచ్‌ఎంలను సన్మానించారు. ఇటీవలే ఫిజికల్ సైన్స్ విభాగం నుంచి ఎడ్ల సుకన్య గెజిటెడ్ హెచ్‌ఎంగా మాచవరం పాఠశాలకు పదోన్నతిపై వచ్చారు. అలాగే కొల్చారానికి గెజిటెడ్ హెచ్‌ఎంగా బి.రేవతి పదోన్నతిపై వచ్చారు. వీరిని ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం బాధ్యులు మల్లారెడ్డి, పొద్దార్ మధుకర్ రావు, కామాటి పండరి, సంతోష్ కుమార్, దుర్గా ప్రసాద్, సరిత, ఇందిరా, శైలజ, రజిని, భాను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



గెజిటెడ్ హెచ్‌ఎంలను సన్మానిస్తున్న దృశ్యం

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి అనర్థం

మున్సిపల్ కమిషనర్ శ్రీరాంచరణ్‌రెడ్డి

నర్సాపూర్: ప్లాస్టిక్‌తో పర్యావరణానికి అనర్థం జరుగుతోందని మున్సిపల్ కమిషనర్ శ్రీరాంచరణ్‌రెడ్డి చెప్పారు. బుధవారం పట్టణంలోని గీత విద్యాలయం విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలు, వాటి నివారణ మార్గాలు, ప్లాస్టిక్ వినియోగంతో సంభవించే అనర్థాలను నాటకాలు, ప్ల కార్డుల రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌తో అనర్థాలను వివరించి దాని వాడకాన్ని అందరు మాను కోవాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేనేజర్ మధుసూదన్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ మహేష్, ఇతర సిబ్బంది శ్రీకాంత్, ఉదయ్‌కుమార్ పాఠశాల ప్రిన్సిపాల్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ రాంచరణ్‌రెడ్డి

సాగులో సాంకేతికతను ఉపయోగించుకోవాలి

మండల వ్యవసాయ అధికారి బాల్‌రెడ్డి

హవేళిఘణాపూర్(మెదక్): రైతులు పంటల సాగులో సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా సులభతరంగా వ్యవసాయం చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి బాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన హవేళిఘణాపూర్‌లో రైతులు డ్రోన్ సాయంతో మందు పిచికారీని చేసే పద్ధతిని ఆయన పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. సాంకేతికతను ఉపయోగించుకొని సాగులో మెలకువలు పాటించాలని ఆయన సూచించారు.



డ్రోన్ పనితీరును గురించి వివరిస్తున్న బాల్‌రెడ్డి

సంక్షిప్త వార్తలు

◆ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నర్సాపూర్: సీఎం రిలీఫ్ ఫండ్ పథకంతో పేదలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి చెప్పారు. బుధవారం మెదక్, నర్సాపూర్ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. పథకం కింద ప్రభుత్వం నుంచి పేదలకు ఆర్థిక సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

◆ టేక్మాల్(మెదక్): మండలంలోని పలువురు లబ్ధిదారులకు రూ.13.47లక్షల విలువైన చెక్కులను బుధవారం కాంగ్రెస్ నాయకులు అందించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్, జోగిపేట మార్కెట్ కమిగా వైస్ చైర్మన్ సత్యనారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్లు సత్యం, పాపయ్య, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, సంగమేశ్వర్‌గౌడ్, శ్రీధరచారి, కిషోర్, సాగర్, మజహర్, మాణెయ్య, మహేష్‌రెడ్డి, రాజుగౌడ్, పెంటయ్య, సంగమేశ్వర్, భూంరెడ్డి, రాంచందర్, సాయిబాబ తదితరులు ఉన్నారు.

◆ నేటి ధర్నాను విజయవంతం చేయండి

కౌడిపల్లి(నర్సాపూర్): ఈనెల 11న ఉదయం 10గంటలకు కౌడిపల్లిలో విద్యుత్, యూరియా సమస్యలపై నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామాగౌడ్ తెలిపారు. ప్రభుత్వ నిర్లక్షానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రైతులకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని, ఈ ధర్నాలో ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్గొంటారని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

◆ ఫైనల్ ఓటరు లిస్టు విడుదల

మనోహరాబాద్(తూప్రాన్): మండల పరిషత్, జిల్లా పరిషత్‌కు సంబంధించిన ఫైనల్ ఓటర్ లిస్టును మనోహరాబాద్ ఎంపీడీఓ రవీందర్ విడుదల చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఫైనల్ లిస్టును ఏర్పాటు చేశారు. మండలంలో 7 ఎంపీటీసీ స్థానాలు, ఒక జడ్పీటీసీ 37 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. 10,307 మంది పురుషులు, 10709 మంది మహిళా ఓటర్లు కలిపి 21,016 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

◆ హవేళిఘణాపూర్(మెదక్): మెదక్ మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన జెడ్పీటీసీ ఎంపీటీసీ ఫైనల్ ఓటరు లిస్టును గ్రామ పంచాయతీల్లో బుధవారం విడుదల చేసినట్లు ఎంపీడీఓ ప్రవీణ్ తెలిపారు. గత 6వ తేదీన ఓటరు లిస్టులు అభ్యంతరాల కోసం అందుబాటులో ఉంచి 10న చివరిగా ఓటరు లిస్టు ఫైనల్ చేసి విడుదల చేసినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు నగేశ్, అశోక్, నవనీత తదితరులు ఉన్నారు.

◆ శివ్వంపేట(నర్సాపూర్): ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఓటరు తుది జాబితాను బుధవారం ఎంపీడీఓ వెంకట లక్ష్మయ్య విడుదల చేశారు. 12 ఎంపీటీసీ, జెడ్పీటీసీకి సంబంధించి మండల వ్యాప్తంగా 34,197 మంది ఓటర్లు ఉండగా.. 65 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

◆ పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేటకు చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ అశోక్ పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం దుప్పట్లను పంపిణీ చేశారు. చలికాలం వస్తుండటంతో ఉదయం పూట పనిచేసే పారిశుధ్య కార్మికులకు ఉపయోగకరంగా ఉండేందుకు దుప్పట్లను పంపిణీ చేసినట్లు అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్మీ జవాన్‌ను పలువురు అభినందించారు.

కుంగిన కల్వర్టుకు మరమ్మతులు



కల్వర్టుకు మరమ్మతులు చేయిస్తున్న స్వామిరాజ్

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చందంపేట-రుద్రారం గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు భారీ వర్షంతో కుంగిపోగా తాజామాజీ సర్పంచ్ స్వామిరాజ్ ముందుకు వచ్చి కల్వర్టు మరమ్మతులు చేపట్టారు. కల్వర్టు కుంగిన చోట జేసీబీతో బండరాళ్లను సరిచేసి మట్టిని నింపారు. తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో వాహనాల రాకపోకలకు ఆటంకం తొలగింది. నెల రోజులుగా గ్రామానికి బస్ సౌకర్యం నిలిచిపోగా మరమ్మతులు చేపట్టడంతో బుధవారం బస్సు ప్రారంభమైందని గ్రామస్తులు తెలిపారు.